**ON THE OCCATION OF CONSTITUTIONAL DAY ON 26th, NOVEMBER, 2023**
**EXAMINATION ON THE CONSTITUTION OF INDIA, THOUGHTS OF PULE-AMBEDKAR-PERYAR CONDUCTED BY ACF ASSOCIATION**

MaximumMarks : 150 | Time : 150 Min

---

1. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఏ రచన నిమ్న జాతీయులకు రాజకీయ బైబిలు వంటిదని చెప్పవచ్చును?.
   a) ది బుద్ధ & హిస్ దమ్మ
   b) రాష్ట్రం మరియు మైనారిటీలు
   c) రనడె, గాంధీ మరియు జిన్నా
   d) వాట్ కాంగ్రెస్ & గాంధీ హావ్ డన్ టు ది ఆన్ టచబుల్స్

   Which work of Dr. BR Ambedkar can be said to be like a political bible for the following nationalities?
   a) The Buddha & His Dhamma
   b) State and Minorities
   c) Ranade, Gandhi and Jinnah
   d) What Congress & Gandhi have done to this on touchables

2. ఈ గ్రంథం ద్వారా విదేశీయులు భారత రాజకీయ సాంఘిక రాజకీయ స్వరూపాన్ని అందులోని జాతీయుల పరిస్థితులను తెలుసుకోగలిగారు?
   a)వాట్ కాంగ్రెస్ & గాంధీ హావ్ డన్ టు ది ఆన్ టచబుల్స్
   b) రనడె, గాంధీ మరియు జిన్నా
   c) పాకిస్థాన్ పై ఆలోచనలు
   d) ది బుద్ధ & హిస్ దమ్మ

   Through this book, the foreigners were able to know the Indian political socio-political structure and the conditions of the nationals in it?
   a) What Congress & Gandhi have done to the on touchables
   b) Ranade, Gandhi and Jinnah
   c)Thoughts on Pakistan
   d)The Buddha & His Dhamma

3. సాంఘిక, ఆర్థిక రాజకీయ విషయములలో మనకు తీవ్రమైన భేదాభిప్రాయాలు ఉన్నవని నీ నెరుగుదును అయినప్పటికీ మనమంతా కలిసి వివిధ ధోరణిలా అన్నింటినీ సమన్వయం చేసుకొని ఒకే దేశం ఒకే ప్రజా అని పించే జాతీయ భావంతో మెలగ గలిగే రోజులు రాగలవాని నేను విశ్వసిస్తున్నాను అని ఏ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రసంగించారు?.
   a) 1946 డిసెంబర్ 9 రాజ్యాంగ చట్ట తొలి సమావేశము
   b) 1946 డిసెంబర్ 13 రాజ్యాంగ సభ సమావేశము
   c) 1946 డిసెంబర్ 17 రాజ్యాంగ సభ సమావేశము
   d) 1946 డిసెంబర్ 19 రాజ్యాంగ చట్ట తొలి సమావేశము

   In which meeting did Dr. BR Ambedkar address that although you know that we have serious differences in social, economic and political matters, I believe that the days will come when we all can coordinate everything with different orientations and unite with the national feeling that one country is one people?
   a) 1946 December 9 Constitutional Law First Conference
   b) 13 December 1946 Constituent Assembly meeting
   c) 17 December 1946 Constituent Assembly meeting
   d) 19th December 1946 Constitutional Law First Conference

4. ఈ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తన హూ ఆర్ సూద్రాస్ (శూద్రులు ఎవరు) అనే పరిశోధన గ్రంథాన్ని ఎవరికి అంకితం ఇచ్చారు
a) బుద్ధుడు b) కబీర్ దాస్ c) జ్యోతిబాపూలే d) రామస్వామి నాయకర్

To whom did Dr. B.R. Ambedkar dedicate his treatise Who Are Sudras?
a) Buddha b)Kabir Das c) Jyotibapule d)Ramaswamy Nayakar

5. "ప్రతి వ్యక్తికి ఒక ఓటు, ప్రతి ఓటుకు ఒకే విలువ" అనే సూత్రాన్ని అనుసరించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏర్పడాలని మానవుని లో నైతిక స్థాయి పెంపొందాలంటే మతం చాలా అవసరం అని మతం పేరుతో మూర్ఖత్వం, చాందసం ప్రభల రాదు అని, మూర్ఖత్వానికి మోసానికి దారి తీసేది మతమే కాదంటూ తన ఏ గ్రంథంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు వివరించారు.
a) ది బుద్ధ & హిస్ దమ్మ
b) రాష్ట్రాలు-అల్ప సంఖ్యాకులు
c) వాట్ కాంగ్రెస్ & గాంధీ హావ్ డన్ టు ది ఆన్ టచబుల్స్
d) రనడె, గాంధీ మరియు జిన్నా

Dr. B.R. Ambedkar said in one of his books that following the principle of "One vote for each person, each vote has the same value", religion is very necessary to raise the moral level of the human being, and that stupidity and deception in the name of religion do not shine, and that it is not religion that leads to fraud to stupidity.
a) The Buddha & His Dhamma
b) States-small numbers
c) What Congress & Gandhi have done to this on touchables
d) Ranade, Gandhi and Jinnah

6. నిమ్న జాతీయులకు ప్రత్యేక గ్రామాలను ప్రత్యేక ఎలక్ట్రిక్ సిస్టం స్టేట్ సోషలిజం అనే అంశాలను వివరిస్తూ ఒక మాటలో చెప్పాలంటే అంబేద్కర్ గారి ఏ రచన దేశ రాజకీయ సమస్యలన్నింటికి ఒక మార్గదర్శకమైన దిక్సూచిగా చెప్పవచ్చు?
a)రనడె, గాంధీ మరియు జిన్నా
b)ది బుద్ధ & హిస్ దమ్మ
c) రాష్ట్రాలు-అల్ప సంఖ్యాకులు
d) వాట్ కాంగ్రెస్ & గాంధీ హావ్ డన్ టు ది ఆన్ టచబుల్స్

Which writing of Ambedkar can be said to be a guiding compass for all the political problems of the country in a word explaining the points of separate villages for low nationalities separate electric system state socialism?
a) Ranade, Gandhi and Jinnah
b) The Buddha & His Dhamma
c) States-small numbers
d) What Congress & Gandhi have done to this on touchables

7. రాజ్యాంగ చట్ట రచన పూర్తి అయిన తర్వాత రాతప్రతులను తయారుచేసి పత్రికలకు విడుదల చేయబడినవి రాజ్యాంగ చట్టంలోని వివిధ చట్టాలపై ప్రజాభిప్రాయం సేకరించేందుకు గాను ఎన్ని మాసాలు గడువు ఇవ్వబడినది?
a) 4 మాసాలు
b) 8 మాసాలు
c) 12 మాసాలు
d) 16 మాసాలు
How many months were given to gather public opinion on the various laws of the Constitution Act after the drafts were prepared and released to the press?

a) 4 months
b) 8 months
c) 12 months
d) 16 months

8. రాజ్యాంగ చట్టంలో పీడిత కులాల వారికి అల్పసంఖ్యా కుల వారికి ప్రత్యేక రక్షణ లేవి కల్పించనట్లయితే దేశం ఏ విధంగా తల్లక్రిందులు అవుతుందో ఉదాహరణకు ఏ దేశ చరిత్ర రుజువు చేస్తుందని రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఉదహరించారు.
a) దక్షిణ ఆఫ్రికా
b) కెన్యా
c) ఐర్లాండ్
d)జర్మనీ

In the Constituent Assembly, Dr. BR Ambedkar mentioned that the history of which country will prove how the country will turn upside down if the minority castes are not given special protection in the constitutional law.
a) South Africa
b) Kenya
c) Ireland
d) Germany

9. అతి స్వల్ప వ్యవధిలోని రాజ్యాంగ చట్టాన్ని అత్యంత రమనీయంగా రచించగలిగిన చట్ట నిర్మాణ సంఘాన్ని ఆ సంఘ అధ్యక్షులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ప్రశంసిస్తూ రాజ్యాంగ చట్టం రచన ద్వారా అంబేద్కర్ గారి జన్మ చరితార్థకమైనదని ఎవరు కొనియాడినారు ?
a) జవహర్ లాల్ నెహ్రూ
b) బాబు రాజేంద్రప్రసాద్
c) వల్లభాయ్ పటేల్
d) గ్రాన్విల్ ఆస్టిన్

Who praised the law-making body which was able to write the constitutional law in a very short period of time and praised Dr. BR Ambedkar, the president of that body, that Ambedkar's birth was historic through the writing of the constitutional law?
a) Jawahar Lal Nehru
b) Babu Rajendraprasad
c) Vallabhbhai Patel
d) Granville Austin

10. తన వ్యక్తిత్వానికే ప్రమాదకరమైన విధంగా ఏ మగాడు కృతజ్ఞత చూపలేడు , తన శీలాన్ని ప్రమాదం ఏర్పడే విధంగా ఏ స్త్రీకృతజ్ఞతలను ప్రదర్శించలేదు, తన స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లే విధంగా ఏ దేశం కృతజ్ఞత కనబరచజాలదు. మన భారతదేశంలో భక్తితత్వం అనేది అత్యంత దారుణమైన విధంగా ఉంటుంది. ఈ భక్తి తత్వం నింపాదిగా రాజకీయ రంగంలోకి కూడా ప్రవేశిస్తుంది. వ్యక్తి పూజ దేశాన్ని కృంగదీసి సర్వాధిపత్యానికి దారితీస్తుంది. అంచేత రాజకీయాల్లో భక్తితత్వానికి, వ్యక్తి పూజలకు ఏమాత్రం తావియ్యరాదు. అని ఏ రోజు జరిగిన రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యాఖ్యానించారు?
a) 1949 జనవరి 26
b) 1950 జనవరి 24
c) 1950 జనవరి 25
d) 1950 జనవరి 26

No man shows gratitude to the danger of his personality, no woman shows gratitude to the danger of her morals, no nation shows gratitude to the danger of her freedom. In our

India, Bhaktiism is at its worst. This Bhakti philosophy permeates the political sphere aswell. Worship of the individual leads to totalitarianism. Dr. BR Ambedkar commented in the Constituent Assembly that on which day, there is no merit in politics and personal worship ?

a) 1949 January 26
b) 24 January 1950
c) 1950 January 25
d) 26 January 1950

11. 1951 ఫిబ్రవరి 5 వ తేదీన హిందూ కోడ్ బిల్లు పార్లమెంటులో చర్చలకు ప్రవేశపెట్టబడిన సమయంలో, ఈ బిల్లు ద్వారా స్త్రీ జాతికి సంక్రమించనున్న విప్లవాత్మకమైన భవితవ్యంపై ప్రసంగిస్తూ ఈ సవరణకు కారకుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని మహర్షిగా, అభినవ మనువుగా ప్రశంసించినవారు:

a) హెచ్ వి కామత్
b) గ్రాన్విల్ ఆస్టిన్
c) జె బి కృపలానీ
d) ఎన్ వి గాడ్గిల్

When the Hindu Code Bill was tabled in Parliament on 5th February 1951, who hailed Dr. B.R. Ambedkar, the author of the amendment, as a Maharishi, Abhinava Manu, while speaking on the revolutionary future that this Bill would bring to the female race:

a) H V Kamat
b) Granville Austin
c) JB Kripalani
d) NV Gadgil

12. ఆదిలో పురుషుని కంటే స్త్రీయే ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న ఘట్టాలను కొన్నింటిని గుర్తుకు తెస్తూ కాలగమనంలో మనువు లాంటి శాసన కర్తలంతా స్త్రీల విషయంలో ఎంత పాక్షికంగా, క్రూరంగా వ్యవహరించింది వివరంగా వెల్లడి చేస్తూ పురుషులతో పాటు స్త్రీలకు సమాన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాలంటూ హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్త్రీ దాస్య విమోచకుడయ్యాడని కొనియాడింది ఎవరు :

a) సరోజినీ నాయుడు
b) విజయలక్ష్మి పండిట్
c) దుర్గాబాయి దేశ్ ముఖ్
d) సుచేత కృపలానీ

Reminiscing some of the times when women played a more important role than men in the beginning, revealing in detail how partially and cruelly all legislators like Manu have dealt with women, who praised that Dr. BR Ambedkar became the liberator of women by introducing the Hindu Code Bill to give equal freedom and independence to men and women:

a) Sarojini Naidu
b) Vijayalakshmi Pandit
c) Durgabai Deshmukh
d) Sucheta Kripalani

13. ఉమ్మడి కుటుంబానికి చెందిన ఆస్తిపాస్తులన్నిటిని పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమానంగా పంచి ఇవ్వటం, కుటుంబ బాధ్యతలలో గాని పౌర హక్కులలో గాని ప్రజా వ్యవహారాలలో గాని పురుషులకు ఎంత హక్కు ఉన్నదో అంతే హక్కు స్త్రీలకు కూడా కల్పించాలి అనే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన కండ్లు బాగా మసకలైనప్పటికీ తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా రచించిన హిందూ కోడ్ బిల్లును ఏ ధర్మశాస్త్రం అంగీకరించదు?

1) పరాశర స్మృతి 2) బృహస్పతి 3) మనుధర్మ శాస్త్రం 4) కౌటిల్యుని అర్థశాస్త్రం

a) 1,2,3 b) 2,3 మాత్రమే c) 3 మాత్రమే d) పైవన్నీ

The Hindu Code was written by Dr. B. R. Ambedkar, despite his poor eyesight, with the intention of distributing all the property belonging to the joint family equally to men and women, and giving women the same rights as men in family responsibilities, civil rights, public affairs, etc. Which law does not accept the bill?

1) Parasara Smriti 2) Brihaspati 3) Manudharma Shastra 4) Kautilya's Arthashastra

a) 1,2,3 b) 2,3 only c) 3 only d) All of the above

14. ఒకానొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ దేశంలోని ప్రతి స్వాతంత్ర పౌరుడు తానానుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు కారణమైన వారిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యుడన్న విషయం మరువరాదు అని వ్యాఖ్యానించినది:
a) జస్టిస్ యం.పతంజలి శాస్త్రి
b)జస్టిస్ యస్.యం.సిక్రీ
c) జస్టిస్ కైలాస నాధ్ వాంచు
d) జస్టిస్ యం.సి చాగా
Who mentioned that, it should not be forgotten that Dr. BR Ambedkar was the chief cause of freedom enjoyed by every free citizen of the country, while addressing a public meeting.
a) Justice Ym.Patanjali Shastri
b) Justice Y. Y. Sikri
c) Justice Kailasa Nath Wanchu
d) Justice Y.C Chagla

15. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు వ్రాసిన ది రైజ్ అండ్ ఫాల్ ఆఫ్ ది హిందూ ఉమెన్ (హిందూ స్త్రీ యొక్క అభ్యున్నతి, అధోగతి) అన్న సుదీర్ఘ వ్యాసం ఏ పత్రికలో ప్రచురించబడినది.
a) మహా భోగి
b) ఈవ్స్ వీక్లీ
c) న్యూయార్క్ టైమ్స్
d) లండన్ టైమ్స్
Dr. BR Ambedkar's long essay entitled The Rise and Fall of the Hindu Woman was published in which magazine.
a) Maha Bhogi
b) Eve's Weekly
c) New York Times
d) London Times

16. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేంద్ర న్యాయశాఖ మంత్రిగా తన రాజీనామాకి దారి తీసిన పరిస్థితులు ఏమిటో వివరిస్తూ 1951 అక్టోబర్ 10 వ తేదీన విడుదల చేసిన ప్రసంగ ప్రకటనలో ఈ క్రింది తెలిపిన వాటిలో 4వ కా రణమును గుర్తింపుము
a) హిందూ కోడ్ బిల్లు
b) మంత్రిత్వ శాఖను మార్చకపోవడం
c) సంఘాలలో సభ్యత్వం లేకున్నా ఇవి తీసుకున్న నిర్ణయాలపై మంత్రులందరికి సంయుక్తమైన బాధ్యత లేకపోవడం
d) విదేశాంగ విధానమును రూపొందించడంలో పాలకవర్గం అనుసరించే ధోరణిలో అసంతృప్తి
In a statement issued by Dr. BR Ambedkar on 10 October 1951 explaining the circumstances that led to his resignation as Union Law Minister, identify the 4th reason among the following:
a) Hindu Code Bill
b) Non-change of Ministry

c) Absence of joint responsibility of all the Ministers for the decisions taken by the Unionseven if they are not members
d) Dissatisfaction with the direction of the ruling class in formulating foreign policy.

17. “ప్రజాస్వామ్య వ్యవస్థ జయప్రదం కావాలంటే” అనే అంశంపై ఏ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఉపన్యాసం రాజకీయాలలో పాల్గొనే ప్రతి వ్యక్తికి వెలుగు వాటిక వంటిది:
a) కొలంబియా విశ్వవిద్యాలయం
b) పూనా డిస్ట్రిక్ట్ లైబ్రరీ
c) ఉస్మానియా విశ్వవిద్యాలయం
d) లండన్ లైబ్రరీ
Dr. B.R. Ambedkar's speech in which assembly on the topic "If a democratic system should prevail" is a beacon light for every person who participates in politics:
a) Columbia University
b) Poona District Library
c) Osmania University
d) London Library

18. ఆంధ్రరాష్ట్ర అవతరణకు సంబంధించిన బిల్లు రాజ్యసభలో చర్చకు వచ్చినప్పుడు మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతంలో విశేష ప్రాణ నష్టం జరగటానికి ప్రభుత్వమే కారణమని తెలిపిన సందర్భంలో, రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి రాజ్యాంగాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉన్నదంటూ ఏ కేంద్రమంత్రి గారు వ్యాఖ్యానించినప్పుడు దానికి సమాధానం చెబుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ విధంగా అన్నాడు "రాజ్యాంగాన్ని నేను రచించిన మాట వాస్తవమే కానీ రాజ్యాంగం లోని అన్ని సూత్రాలు కేవలం నా ఒక్కడి అంగీకారంతోనే రచించబడలేదు అన్న విషయం మంత్రిగారు గుర్తించాలి, రాజ్యాంగం లోని కొన్ని అంశాలు నా అభిప్రాయానికి వ్యతిరేకంగా ఉన్నప్పటికిని రాజ్యాంగ సభలోని అధిక సంఖ్యాకుల అభిప్రాయాలకు అనుగుణంగా వాటిని రూపొందించడం జరిగినది అన్నారు"
a) కైలాసనాద్ ఖట్జూ
b) డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ
c) యన్.వి గాడ్గిల్
d) హెచ్. వి. కామత్

When the bill regarding acceding to Andhra state was debated in the Rajya Sabha, Dr. B. R. Ambedkar, in response to which Union Minister's comment that it was ridiculous for the author of the constitution to criticize the constitution when the government blamed the loss of life in the Andhra region, said, "It is true that I wrote the constitution but The minister should realize that all the principles of the constitution were not written with my consent alone, some aspects of the constitution were drafted in accordance with the opinion of the majority in the Constituent Assembly that were against my opinion," he said.
a) Kailasanad Khatju
b) Dr. Shyam Prasad Mukherjee
c) Y.V Gadgil
d) H. V. Kamat

19. “అందరికీ సన్నిహితుడైన వాడు, ఎవరికి స్నేహితుడు కాదన్న సామెత లాగా”భారత దేశానికి అన్నీ శత్రు రాజ్యాలే గానీ ఒక్క మిత్ర రాజ్యం లేకుండా పోయింది అని దేనినుద్దేశించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ విధంగా అన్నారు ?
a) కామన్ వెల్త్ లో సభ్యత్వం
b) అలీన విధానం
c) యూరోపియన్ యూనియన్ లో సభ్యత్వం
d) నానాజాతి సమితిలో సభ్యత్వం

" In which constent Dr. B.R. Ambedkar said, like the saying that one who is close to all, is not a friend to anyone" thus that all the enemy kingdoms of India were left without a single friendly kingdom.
a) Membership in the Commonwealth
b) Internal approach
c) Membership in the European Union
d) Membership in Multi-Jati Samiti

20. నా వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే నేనెక్కువ ప్రాధాన్యత ఇస్తాను అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఏ సభలో ప్రసంగించారు.
a) నాగపూర్ సభ
b) పార్లమెంటు
c) బొంబాయి శాశన సభ
d) మహద్ సభ

Dr. B.R. Ambedkar gave a speech in which assembly saying that I will give more priority to the interests of the country than my personal interests.
a) Nagpur Sabha
b) Parliament
c) Bombay Legislative Assembly
d) Mahad Sabha

21. భారతదేశానికి చైనా ప్రమాదాన్ని హెచ్చరిస్తూ హైదరాబాదును రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని ఏ గ్రంథంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సూచించారు?
a) థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్
b) రనడె, గాంధీ మరియు జిన్నా
c) పాకిస్థాన్ పై ఆలోచనలు
d) ఫెడరేషన్ vs ఫ్రీడం
In which book did Dr. BR Ambedkar suggest the development of Hyderabad as a second capital while warning of China's threat to India?
a) Thoughts on Linguistic States
b) Ranade, Gandhi and Jinnah
c) Thoughts on Pakistan
d) Federation vs Freedom

22. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన అనుయాయులతో తాను స్వీకరించ బోయే బౌద్ధమత విధానము ఈ క్రింది విధంగా ఉంటుందని ప్రకటించాడు
a) హీన యానం
b) మహాయానం
c) బుద్ధుడు ప్రవచించిన మౌలిక సూత్రాలు
d) హీనయానం, మహాయానం
Dr. B.R. Ambedkar announced to his followers that the Buddhist approach he would adopt would be as follows
a) Hina Yanam
b) Mahayana
c) The basic principles prophesied by the Buddha
d) Hinayana, Mahayana

23. మనం పుట్టి పెరిగిన యీ జన్మ భూమిలో సమానత్వం సాధించి నూతన శకాన్ని సృష్టించే మహోద్దేశ్యంతో యినాడు మనమిక్కడ సమావేశమైనాం. ఈనాటి మన సమావేశం మానవ హక్కుల కోసం ఫ్రెంచి ప్రతినిధులు వార్సెల్లీస్ లో సమావేశమైన ఘట్టాన్ని జ్ఞప్తికి తెస్తున్నది. అసలు రాజకీయాల అంతిమ ధ్యేయం మానవ హక్కుల పరిరక్షణే అని డా. బి. ఆర్ అంబేద్కర్ ఏ సభలో ఉపన్యాసం చేశారు.
a) మహద్ సభ
b) యెలా సభ
c) దాదర్ సభ
d) రత్నగిరి జిల్లా సభ
We have gathered here with the main purpose of achieving equality and creating a new era in this land where we were born and raised. Our meeting today is reminiscent of the fierce gathering of French delegates at Versailles for human rights. The ultimate goal of real politics is the protection of human rights. Dr. B. R. Ambedkar gave a lecture in which assembly.
a) Mahad Sabha
b) Yela Sabha
c) Dadar Sabha
d) Ratnagiri Zilla Sabha

24. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఎన్నికల ప్రణాళిక శ్రామిక శక్తుల ప్రగతికి వెలుగు బాటగా తయారైందని భారత దేశం లోని శ్రామిక జీవులంతా కుచ్చితమైన కుల విభేదాలకు స్వస్తి చెప్పి డా "అంబేద్కర్ నాయకత్వంను అంగీకరించే పక్షంలో ప్రపంచంలో మరే దేశంలోను కనీవినీ ఎరుగని పద్ధతిలో పారిశ్రామిక విప్లవాన్ని తాను సాధించగలడని ఏ పత్రిక వ్రాసింది.
a) అమెరికన్ పత్రిక
b). లండన్ పత్రిక
c). జర్మన్ పత్రిక
d). రష్యా పత్రిక
A newspaper wrote that the election plan of the Independent Labor Party has become a path of light for the progress of the working forces. If all the working people in India accept the leadership of Dr. Ambedkar, saying that they will put an end to the exact caste differences, they will be able to achieve the industrial revolution in a way that is not known in any other country in the world.
a) American magazine
b) London magazine
c) German magazine
d) Russian magazine

25. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరణం నిమ్నజాతీయులకు ఎంత నష్టమో యావత్ భారతదేశానికి అంతే నష్టం అని ఆయన లేని వెలితిని పూడ్చటం అసాధ్యం అని ఏ పత్రిక సంపాదకీయం వ్రాసింది?
a) న్యూయార్క్ టైమ్స్
b) లండన్ టైమ్స్
c) మెయిల్ పత్రిక
d) శంకర్స్ వీక్లీ పత్రిక
Which magazine editorialized that Dr. BR Ambedkar's death was as much a loss to the lower castes as it was to the whole of India, and it was impossible to cover his absence?
a) New York Times
b) London Times
c) Mail magazine
d) Shankar's Weekly magazine

26. బౌద్ధం పై పూర్తి అవగాహన కలుగజేసేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన పుస్తకాలలో ఈ క్రింది వానిలో కానిదేది ?

1) ది బుద్ధ అండ్ హి ఇస్ దమ్మ
2) ది రివల్యూషన్ అండ్ కౌంటర్ ది రివల్యూషన్ ఇన్ ఏన్షియంట్ ఇండియా
3) బుద్ధుడు-కార్ల్ మార్క్స్
4) బుద్ధుడి మార్గం

a) 1,2 మాత్రమే
b) 1,2,3 మాత్రమే
c) 2,4 మాత్రమే
d) 4 మాత్రమే
Which of the following books was written by Dr. BR Ambedkar to give a complete understanding of Buddhism?
1) The Buddha and He is Dhamma
2) The Revolution and Counter Revolution in Ancient India
3) Buddha-Karl Marx
4) Path of Buddha

a) 1,2 only
b) 1,2,3 only
c) 2,4 only
d) 4 only

27. అంటరాని కులస్తుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సంస్కృత పాఠ్య భాగము ఇచ్చేందుకు హై స్కూల్ నందు ఉపాధ్యాయులు అంగీకరించనందున ప్రత్యేక పాఠ్యభాగంగా ఏ భాషను తీసుకోవలసి వచ్చింది
a) హిందీ
b) పాళీ
c) పర్షియన్
d) ఉర్దూ
Dr. BR Ambedkar, who was an untouchable caste, had to take which language as a special subject because the teachers in the high school agreed to give him a Sanskrit subject.
a) Hindi
b) Pali
c) Persian
d) Urdu

28. అంబేద్కర్ గారికి అపూర్వమైన కొలంబియా విశ్వవిద్యాలయంలో చదివే అవకాశం కలిగించి ఉత్తరోత్తర యావత్ భారత పీడిత జాతులందరికీ విద్యా బిక్ష పెట్టినవాడైన బరోడా మహారాజు
a) దామాజీ రావు
b) గోవిందరావు
c) మొదటి షాయాజీ రావు
d) షంషేర్ బహదూర్ షాయాజీ రావు గైక్వాడ్
The Maharaja of Baroda who gave Ambedkar an unprecedented opportunity to study at Columbia University and gave education to all the oppressed tribes of North India.
a) Damaji Rao
b) Govinda Rao
c) First Shayaji Rao
d) Shamsher Bahadur Shayaji Rao Gaikwad

29. అమెరికాలోని లక్షలాది నీగ్రోలకు దాస్య విముక్తి కలిగించే అమెరికా దేశపు ఏ రాజ్యాంగ సవరణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ఎంతగానో ఆకర్షించింది.

a) 13 వ సవరణ
b) 14 వ సవరణ
c) 15 వ సవరణ
d) 16 వ సవరణ
Dr. B. R. Ambedkar was so impressed by the constitutional amendment of the American country which freed millions of blacks in America from slavery.
a) 13th Amendment
b) 14th Amendment
c) 15th Amendment
d) 16th Amendment

30. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ప్రారంభించిన మూక్ నాయక్ పత్రిక ప్రచురణకు ఆర్థిక సహాయం చేసి అస్పృశ్యుల సాంఘిక అభివృద్ధి విషయంలో శ్రద్ధ చూపిన సాహు మహారాజ్ ఏ సంస్థానాధీసులు
a) బరోడా
b) జోనాగడ్
c) కాశ్మీర్
d) కొల్హాపూర్
Sahu Maharaj who helped finance the publication of Mook Naik magazine started by Dr. BR Ambedkar and paid attention to the social development of untouchables.
a) Baroda
b) Jonagad
c) Kashmir
d) Kolhapur

31. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమెరికా, లండన్ విశ్వవిద్యాలయాల తర్వాత తర్క శాస్త్రం అధ్యయనం కోసం వెళ్ళిన భాన్ విశ్వవిద్యాలయం ఏ దేశంలో కలదు
a) జపాన్
b) చైనా
c) జర్మనీ
d) రష్యా
In which country is Bhan University where Dr. BR Ambedkar went to study logic after American and London universities?
a) Japan
b) China
c) Germany
d) Russia

32. తిరువాన్కుర్ సంస్థానానికి చెందిన వైకం అనే గ్రామంలో అస్పృశ్యులు అనుభవిస్తున్న ఘోరమైన సాంఘిక కట్టుబాట్లనెదిరిస్తూ రామస్వామినాయకర్సాగిస్తున్న సాంఘిక పోరాటాన్ని ప్రశంసిస్తూ, ప్రోత్సహిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన ఏ పత్రికలో సంపాదకీయాలు వ్రాశారు?
a) మూక్ నాయక్
b) సరస్వతి విలాస్
c) భహిష్కృత భారత్ పత్రిక
d) నవ భారత చరిత్ర
Dr. BR Ambedkar wrote editorials in which journal praising and encouraging Ramaswamy Naykar's social struggle against the dire social constraints suffered by the untouchables in the village Vaikm of Thiruvankur district?
a) Mook Naik
b) Saraswati Vilas

c) Banishkrita Bharat magazine
d) Modern Indian History

33. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ సభలో నిమ్న జాతీయుల భవిష్యత్ కర్తవ్యాన్ని ప్రబోధిస్తూ "అగ్రవర్ణాల వారిలో మార్పు రావాలని కోరేముందు, మనలోనే మార్పు అవసరమని మనమంతా గుర్తించాలి. అగ్రవర్ణస్తుల ఇళ్ల చుట్టూ పడిగాపులు గాస్తు వారు తినగా పారవేసిన ఎంగిలి మెతుకుల కోసం అర్రులు జాచే మనస్తత్వం మన వారిలో పూర్తిగా పోవాలి. అగ్రవర్ణాల వారు మనల్ని నీచంగా చూస్తున్నారని బాధపడే ముందు మనలోనే ఒకరినొకరు నీచంగా చూచుకోవటం మానివేయాలి. మనల్ని మనం గౌరవించుకుంటే మన శక్తి సామర్థ్యాలపై నమ్మకం కలుగుతుంది. స్వయంకృషి ద్వారా మనం పైకి వచ్చేందుకు ప్రయత్నించాలి ఎన్ని కష్టాలనైనా భరించి సంతానాన్ని విద్యావంతులుగా చేయాలి. అలా గుర్తించని తల్లిదండ్రులు నా దృష్టిలో మృగప్రాయులే" అని పేర్కొన్నారు.
a) మహద్ సభ
b) నాగపూర్ సభ
c) యేలా సభ
d) దాదర్ సభ
Dr. B.R. Ambedkar in A Sabha inciting the future duty of the lower castes said "Before we ask for change in the upper castes, we should all realize that we need change in ourselves. The mentality of scrambling around the houses of the upper castes for the leftovers eaten by the upper castes should be completely eradicated from us. We should stop looking down on each other before we feel bad that the upper castes are looking down on us. When we respect ourselves, we believe in our abilities. We should try to come up through self-cultivation and make our children educated by bearing all the hardships. "Parents who don't recognize that are beasts in my eyes," he said.
a) Mahad Sabha
b) Nagpur Sabha
c) Yela Sabha
d) Dadar Sabha

34. పశు మాంసం భక్షిస్తుండడం వల్లనే నిమ్న జాతీయులు అస్పృశ్యులు గా చూడబడుతున్నారంటూ కొందరు లేవదీసిన విమర్శకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ పత్రిక నందు ప్రతి విమర్శగా వ్యాసం రాస్తూ పశు మాంసం భక్షించే మహమ్మదీయులను, తెల్లదొరలను అస్పృశ్యులుగా ఎందుకు పరిగణించలేదంటూ తిరుగు సవాల్ చేశారు?
a) ముఖ్ నాయక్
b) సరస్వతీ విలాస్
c) బహిష్కృత భారత్ పత్రిక
d) న్యూయార్క్ టైమ్స్
To the criticism raised by some that low castes are seen as untouchables because they eat animal meat, Dr. B.R Ambedkar wrote an article as a criticism in which magazine and challenged why the Mohammedans who eat animal meat and white people are not considered as untouchables?
a) Mukh Naik
b) Saraswati Vilas
c) Bhaishkrita Bharat magazine
d) New York Times

35. నిమ్న జాతీయుల భవిష్యత్తు కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ "అస్పృశ్యులమనే భావం నిమ్న జాతీయుల్లో రూపుమాసిపోవాలని, వస్త్రధారణ లోను, పరిశుభ్రత లోను, మాటల తీరులోను నిమ్న జాతీయుల్లో మార్పు రావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ రోజు జరిగిన సభలో ఉద్బోధించారు:
a) 1927 డిసెంబర్ 25
b) 1927 డిసెంబర్ 26
c) 1927 డిసెంబర్ 27

d) 1927 డిసెంబర్ 28
Talking about the future program of the lower castes Dr. B.R. Ambedkar exhorted in the meeting held that "The feeling of untouchability should disappear among the lower castes, there should be a change in dress, cleanliness and manner of speech among the lower castes:
a) 25 December 1927
b) 26 December 1927
c) 27 December 1927
d) 28 December 1927

36. మతాధిపతుల ఆగడాలను ఖండిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ పత్రికలో ఈ క్రింది విధంగా వ్రాశారు "మారుతున్న ప్రపంచం తో పాటు మన దేశం కూడా అధునాతన పద్ధతులతో అభివృద్ధి చెందేందుకు మతాధిపతుల దోపిడీ విధానం హిందువులలోనే కాక, క్రైస్తవులలోనూ, మహమ్మదీయులలోనూ, పార్శీ మతస్తుల లో కూడా విపరీతంగా ఉన్నదని అందుచేత ఈ మతాలకు చెందిన వారంతా మత గురువుల దోపిడీ విధానాన్ని అరికట్టే విషయమై గట్టిగా ఆలోచించాల్సి ఉంది"
   a) బొంబాయి క్రానికల్
   b) సరస్వతీ విలాస్
   c) బహిష్కృత భారత్ పత్రిక
   d) ముక్ నాయక్

Dr. B.R. Ambedkar in which magazine, condemned the practices of religious leaders, wrote as follows "The exploitation of religious leaders is rampant not only among Hindus, but also among Christians, Mohammedans and Parsis, so that all the people belonging to these religions, in order to develop our country with advanced methods, along with the changing world, There is a need to think hard about curbing the exploitation by the religious gurus."
a) Bombay Chronicle
b) Saraswati Vilas
c) Bhaishkrita Bharat magazine
d) Mook Nayak

37. ఒకవైపు నాసిక్ లో అస్పృశ్యులని దేవాలయాలలోకి రానీయకుండా కట్టడి చేస్తుండగా అస్పృశ్యులు సైతం హిందువులే అంటూ గాంధీజీ వాదించటం అర్థంలేని విషయం అని ఏ పత్రిక వ్రాసింది.
a) న్యూయార్క్ టైమ్స్
b) లండన్ టైమ్స్
c) బొంబాయి క్రానికల్
d) ముక్ నాయక్
On the one hand, which newspaper wrote that it is meaningless for Gandhiji to argue that untouchables are also Hindus while untouchables are being prevented from entering temples in Nashik.
a) New York Times
b) London Times
c) Bombay Chronicle
d) Mook Nayak

38. 1932 సంవత్సరంలో బ్రిటిష్ ప్రధాని రామ్ సే మెక్డోనాల్డ్ విడుదల చేసిన కమ్యూనల్ అవార్డులో ఈ క్రింది వారిలో ఎవరికి ప్రత్యేక నియోజకవర్గాలు ఆమోదిస్తూ ఈ అవార్డులో స్పష్టం చేయబడి ఉన్నది.
   1) మహమ్మదీయులు2) క్రైస్తవులు3) సిక్కులు4) నిమ్న జాతీయులు

   a) 1,2,3 మాత్రమే సరైనవి
   b) 4 మాత్రమే
   c) 2,4 మాత్రమే

d) 1,2,3,4 సరి అయినవి

In the Communal Award issued by the British Prime Minister Ramse Macdonald in the year 1932, which one of the following has been clarified in this award by approving special constituencies.

1) Muhammadans 2) Christians 3) Sikhs 4) Lower Nationalities

a) Only 1,2,3 are correct
b) 4 only
c) 2,4 only
d) 1,2,3,4 are correct

39. అస్పృశ్యుల దేవాలయ ప్రవేశంపై శాసనసభలో ప్రవేశపెట్టబడిన బిల్లు వీగిపోయిన సందర్భంలో గాంధీజీని తన దీక్ష కార్యక్రమము ప్రారంభించాల్సిందిగా కేలప్పను కోరగా దానికి గాంధీజీ సమాధానం ఇస్తూ అస్పృశ్యులు ప్రవేశించడం బహుశా ఆ దేవుడికే ఇష్టం లేదేమోనని ఏ దేవాలయం నుద్దేశించిఅన్నాడు?
a) సోమనాద్ ఆలయం
b) బృహదీశ్వర ఆలయం
c) శ్రీ జగన్నాధ ఆలయం
d) గురువాయూర్ దేవాలయం

Kelappan asked Gandhiji to start his initiation program in the case of the defeat of the bill introduced in the Legislative Assembly on the entry of untouchables into the temple. Gandhiji replied that perhaps the god himself did not want the entry of untouchables and said which temple he was referring to?
a)Somanad temple
b) Brihadishwara temple
c) Sri Jagannadha Temple
d) Guruvayur

40. గ్రంథాలయం కోసం గృహ నిర్మాణం మొదలుపెట్టిన యావత్ ప్రపంచం లోని మొదటివాడు
a) థామస్ జాఫర్సన్
b) కార్ల్ మార్క్స్
c) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
d) మార్టిన్ లూథర్ కింగ్

He was the first in the world to start building a house for a library
a) Thomas Jefferson
b) Karl Marx
c) Dr. BR Ambedkar
d) Martin Luther King

41. అస్పృశ్యుల కడగండ్లను కళ్ళకు కట్టేలా వర్ణించబడ్డ ఏ నాటకం చూసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కంటతడి పెట్టాడు?
a) మాల పిల్ల
b) కల్లి తుర
c) ది ఖాంచ దివా
d) షారె

Dr. BR Ambedkar was moved to tears by which drama which was depicted as blinding the untouchables?
a)Mala Pilla
b)Kallithura
c) The Kancha Diva

d) Share

42. బొంబాయి రాష్ట్రంలో వ్యవసాయ కూలీ కుటుంబాలను నిర్బంధ దాస్యానికి గురి చేస్తున్న ఏ పద్ధతిని రద్దు చేయాలంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టారు?
a) ముఫాజల్
b) వతన్
c) జర్మీ
d) పగిడి

Dr. BR Ambedkar introduced a bill in the Legislative Assembly to abolish which practice of involuntary servitude of agricultural labor families in Bombay state?
a) Mufazal
b) Homeland
c) Germi
d) Pagidi

43. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కారణజన్ముడని, యూదుల దాస్య విముక్తికై మోజెస్ అవతరించినట్లుగా నిమ్నజాతీయుల దాస్య విముక్తికై అవతరించిన మహాపురుషుడని ప్రసంసించినవారు:
a) ఆచార్య వినోబా భావె
b) ఆచార్య సుఖదేవ్
c) ఆచార్య రంగాచార్యులు
d) ఆచార్య ఎం వి డోండ్
Dr. B.R. Ambedkar was praised as a born of reason, a great man who appeared for the emancipation of the following nationalities as Moses appeared for the emancipation of the Jews:
a) Acharya Vinoba Bhave
b) Acharya Sukhadev
c) Acharya Rangacharyas
d) Acharya MV Dond

44. చరిత్ర నిర్మాణం గురించి ఈ క్రింది వాటిని జాతపరచుము

| | |
|---|---|
| 1) అగస్టీయన్ సిద్ధాంతంప్రకారం | A) భౌగోళికమైన, భౌతికమైన మార్పుల వలన. |
| 2) బకిల్ సిద్ధాంతం ప్రకారం | B) దేవుని చేతుల్లో ఉంది. |
| 3) కార్ల్ మార్క్స్ సిద్ధాంతం ప్రకారం | C) మానవుడే ముఖ్య పాత్రధారి |
| 4) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిప్రాయం | D) ఆర్థిక శక్తులలో చరిత్ర పుట్టుకొస్తుంది. |

a) 1-A, 2-B, 3-C, 4-D
b) 1-B, 2-A, 3-D, 4-C
c) 1-D, 2-B, 3-C, 4-A
d) 1-A, 2-B, 3-D, 4-C

State the following about the structure of history

| | |
|---|---|
| 1) According to Augustian theory | A) Due to geological, physical changes. |
| 2) According to Buckle's doctrine | B) is in the hands of God. |
| 3) According to the theory of Karl Marx | C) Man is the main actor |
| 4) Dr. BR Ambedkar's opinion | D) History emerges in economic forces. |

a)1-A, 2-B, 3-C, 4-D
b)1-B, 2-A, 3-D, 4-C
c)1-D, 2-B, 3-C, 4-A

d)1-A, 2-B, 3-D, 4-C

45. భారతీయులు తమ మతానికి పైన దేశాన్ని ఉంచుతారా వారు మతాన్ని దేశం పైన ఉంచుతారా? పార్టీలు దేశానికి అతీతంగా మతాన్ని ఉంచినట్లయితే మన స్వాతంత్య్రం రెండోసారి ప్రమాదంలో పడవచ్చు ఈ సంఘటనను మనమందరం దృఢంగా కాపాడుకోవాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ రచన లేదా ప్రసంగంలో చూడవచ్చు
a) రాష్ట్రాలు మైనారిటీలు
b) పాకిస్తాన్ పై ఆలోచనలు
c) నవంబర్ 25, 1949 రాజ్యాంగ సభలో ప్రసంగం
d) జనవరి 25, 1950 రాజ్యాంగ సభలో ప్రసంగం.

Do Indians put country above their religion Do they put religion above country? Which Dr. BR Ambedkar's writing or speech says that if parties place religion above the nation, our freedom may be in danger for the second time.
a) States are minorities
b) Thoughts on Pakistan
c) November 25, 1949 speech in the Constituent Assembly
d) January 25, 1950 speech in the Constituent Assembly.

46. మహాసాధ్వి రమాబాయి అంబేద్కర్ ఏ సంవత్సరంలో మరణించినారు
a) 1935
b) 1936
c) 1937
d) 1938

In which year did Mahasadvi Ramabai Ambedkar die?
a) 1935
b) 1936
c) 1937
d) 1938

47. భారత కుల వ్యవస్థను ఆలోచనాత్మకంగా విమర్శిస్తూ, సమాజంలో అసమానతలను ప్రశ్నించడానికి మహిళలు దిగువ కులాల వారికి విద్య ఎంతో అవసరమని 18వ శతాబ్దంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్లో చదివే కాలంలో ఎవరి పుస్తకాల పట్ల ఆకర్షితుడైనాడు?
a) థామస్ పెయినే
b) శ్రీ నారయాణ మేఘజీ లోఖండే
c) కబీర్ దాస్
d) గురు నానక్
Mahatma Jyotibapoole, who worked for the development of education in the 18th century, who critically criticized the caste system of India and questioned the inequalities in the society, said that women of the lower castes needed education, whose books he was attracted to during his school days?
a) Thomas Paine
b) Sri Narayana Meghji Lokhande
c) Kabir Das
d) Guru Nanak

48. బొంబాయి మిల్స్ హాండ్స్ అసోసియేషన్ అనే పేరుతో మొట్టమొదటి భారత కార్మిక సంఘాన్ని ప్రారంభించడానికి జ్యోతి రావు పూలేకు సహాయం చేసిన వ్యక్తి?
a) జగన్నాద్ శనకర్ సేట్

b) దావ్ దాజీ
c) శ్రీ నారయాణ మేఘజీ లోఖండే
d) ముకుంద రావు పాటిల్
Who helped Jyoti Rao Phule to start the first Indian trade union named Bombay Mills Hands Association?
a) Jagannad Shanakar Sat
b) Dav Daji
c) Shri Narayana Meghji Lokhande
d) Mukunda Rao Patil

49. రైతుల కష్టనష్టాల గురించి మహాత్మా జ్యోతిరావు పూలే వ్రాసిన రచన
a) ఇషారా
b) కల్టివేటర్స్ రైట్స్
c) కల్టివేటర్స్ స్ట్రగుల్
d) కల్టివేటర్స్ విప్ కార్డ్
A work written by Mahatma Jyoti Rao Phule about the plight of farmers
a) Hint
b) Cultivators' Rights
c) Cultivators Struggle
d) Cultivators Whip Card

50. సమానత్వం, మానవత్వం, సౌభ్రాతృత్వం పెంచే నీతి పరమైన ఆలోచనలను అంగీకరించాలని, ఆచరణలో లేని కఠోరమైన మత సాంప్రదాయాలను వదిలి వేయాలని తెలిపే జ్యోతిరావు పూలే చివరి రచన?
a) సార్వజనిక సత్య ధర్మ
b) ఇషారా
c) సత్ సార్
d)గులాంగిరి
The last work of Jyoti Rao Phule which states that we should accept the ethical ideas that promote equality, humanity and brotherhood and leave the rigid religious traditions that are not practical?
a) Universal Satya Dharma
b) Hint
c) Sat sir
d) Gulangiri

51. జాతీయ అభివృద్ధికి కులాల మధ్య అసమానతలే ఆటంకం అని సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించేది అర్థంలేని భావ ప్రకటనలు, ప్రచారాలేనని అలాంటివి ప్రజలకు, చివరికి దేశానికి కూడా ఎంతో కీడు చేస్తున్నాయని ఏ రచనలలో పూలే వ్యాఖ్యానించారు?
a) సత్ సార్
b) ఇషారా
c) సార్వజనిక సత్య ధర్మ
d) గులాంగిరి
In which writings Phule commented that it is meaningless slogans and propaganda that mislead the common people that caste inequality is an obstacle to national development and that such things do great harm to the people and ultimately to the country as well?
a) Sat sir
b) Hint
c) Universal Satya Dharma
d) Gulangiri

52. ఆధునిక భారతదేశంలోని గొప్ప శూద్రుడు పూలే, హిందూ అణగారిన వర్గాలకు, హిందూ కులాలకు బానిసత్వం గురించి అవగాహన కల్పించడమే కాక భారతదేశానికి విదేశీ పాలన నుంచి స్వాతంత్ర్యం కంటే సామాజిక ప్రజాస్వామ్యం ఎంతో అవసరం అన్న గొప్ప సందేశాన్ని ఇచ్చిన మహానుభావుడు అని పేర్కొన్నది?
a) పండిట్ జవహర్ లాల్ నెహ్రూ
b) గోవింద్ గణపత్ కాలే
c) వల్లభాయ్ పటేల్
d) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
Who said that Phule, the great Shudra of modern India, is said to be the great man who not only made the Hindu downtrodden sections and Hindu castes aware of slavery but also gave the great message that India needed social democracy more than independence from foreign rule?
a) Pandit Jawahar Lal Nehru
b) Gobind Ganpat Kale
c) Vallabhbhai Patel
d) Dr. BR Ambedkar

53. తమ బాల్యంలో దండు పట్టా (ఒక విధమైన కత్తి సాము) లోను విలువిద్య లోను ఏ ఉద్దేశంతో తమరు శిక్షణ పొందే వారిని దొండిబా అడిగిన ప్రశ్నకు జ్యోతిరావు పూలే ఈ క్రింది తెలిపిన సమాధానం ఇచ్చారు
a) మనకి అపకారులైన బ్రిటిష్ వారిని జయించడానికని
b) మనకి ఉపకారులైన మనువాదులను జయించడానికని
c) మనకి అపకారులైన మనువాదులను జయించడానికని
d) మనకి ఉపకారులైన బ్రిటిష్ వారిని జయించడానికని
Jyoti Rao Phule gave the following answer to the question asked by Dondiba to those who train themselves in dandu patta (a kind of sword) and archery in their childhood.
a) To conquer the British who were our enemies
b) To conquer the Manuvas who are helpful to us
c) To vanquish the evildoers
d) To conquer the British who were our benefactors

54. బ్రాహ్మణుడు, బ్రాహ్మణుడు కాని వాడిని చంపితే చాంద్రాయణ ప్రాయశ్చిత్తము అనే శిక్ష ఉంటుందని జ్యోతిరావు పూలే గులాంగిరి పుస్తకంలో తెలిపినాడు. చాంద్రాయణ ప్రాయశ్చిత్తం అనగానేమి?
a) పెద బ్రాహ్మణుడుకి నవధాన్యాలు ధాన్యం చేయడం
b) ఒక గంట పాటు చప్పులు లేకుండా బండ మీదనిలబడటం
c) ఒక గంట పాటు ఏమి తినకుండా ఉండటం
d) సన్యాసం పుచ్చుకోవడం
Jyotirao Phule in his book Gulangiri states that killing a Brahmin or a non-Brahmin is punishable by Chandrayana Prayaschittam.What is lunar atonement?
a) Giving new grains to a Peda Brahmin
b) Standing on a rock for an hour without slapping
c) Abstaining from food for an hour
d) Practicing asceticism

55. సావిత్రిబాయి పూలే చరక ద్వారా సొంతగా నేసుకున్న వస్త్రాలను ప్రోత్సహించడానికి మహిళా సేవా మండలిని ఎప్పుడు స్థాపించింది?
a) 1850
b) 1851
c) 1852
d) 1853

When did Savitribai set up the Mahila Seva Mandal to promote self-woven textiles by Phule Charaka?
a) 1850
b) 1851
c) 1852
d) 1853

56. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితంలోని ముఖ్య సంఘటనల లో ఈ క్రింది వానిలో సరికాని దానిని గుర్తించుము
a) ప్రప్రదముగా శూద్ర, అతిసూద్ర బాలికలకు పాఠశాల స్థాపన- 1848
b) శ్రామిక ప్రజల కొరకు రాత్రి బడి స్థాపన
c) అక్రమ సంతానం మరియు వారి తల్లుల కోసం ఇంటిలో ఆశ్రమం ఏర్పాటు -1864
d) సత్య శోధక్ సమాజ్ ను స్థాపించుట-1873
Among the important events in the life of Mahatma Jyoti Rao Phule, identify the incorrect one in the following
a) Establishment of school mainly for Sudra and Atisudra girls- 1848
b) Establishment of night school for working people
c) Establishment of home ashram for illegitimate children and their mothers -1864
d) Establishment of Satya Shodhak Samaj-1873

57. మాన్యశ్రీ కాన్షిరాం గారు రచించిన చెంచా యుగం పుస్తకములో మండల కమిషన్ నివేదిక ప్రకారం భారత దేశ జనాభాలో 52% గల ఓబీసీలు పార్లమెంటులో వారి శాతం ఎంత శాతం ఉన్నదని తెలిపినారు?
a) 7-8%
b) 8-9%
c) 10-12%
d) 19-20%
According to Mandal Commission report in Chencha Yugam book written by Manyashree Kanshiram, OBCs who are 52% of the population of India, what is their percentage in Parliament?
a) 7-8%
b) 8-9%
c) 10-12%
d) 19-20%

58. మాన్యశ్రీ కాన్షిరాం పేర్కొన చెంచాలలో రకాలను జతపరచుము

| | |
|---|---|
| 1) షెడ్యూలు కులాలు | A) నెట్టబడిన చెంచాలు |
| 2) షెడ్యూలు జాతులు | B) కోరికలతో ఉన్న చెంచాలు |
| 3) ఇతర వెనుకబడిన కులాలు | C) అయిష్ట చెంచాలు |
| 4) మైనారిటీలు | D) నిస్సహాయ చెంచాలు. |

a) 1-A, 2-B, 3-C, 4-D
b) 1-B, 2-A, 3-D, 4-C
c) 1-C, 2-A, 3-B 4-D
d) 1-A, 2-B, 3-D, 4-C
Enclose the types of spoons mentioned by Manyashree Kanshiram

| | |
|---|---|
| 1) Schedule castes | A) Pushed spoons |
| 2) Schedule species | B) Spoons with bites |
| 3) Other Backward Castes | C) Reluctant Spoons |
| 4) minorities | D) helpless spoons. |

a)1-A, 2-B, 3-C, 4-D
b)1-B, 2-A, 3-D, 4-C

c) 1-C, 2-A, 3-B 4-D
d)1-A, 2-B, 3-D, 4-C

59. పూనా ఒప్పందం దళితులకు కాలం చెల్లిన రచ్చబండ తరహా వ్యవస్థగా మిగిలిందని పేర్కొన్నది
a) మాన్యశ్రీ కాన్షిరాం
b) బాబు జగజ్జీవన్ రావు
c) జోగేంద్ర నాధ్ మండల
d)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
The Poona Pact stated that Dalits remained an outmoded Ratchabanda-style system
a) Manyashree Kanshiram
b) Babu Jagajjeevan Rao
c) Jogendra Nadh Mandal
d) Dr. BR Ambedkar

60. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అమాయక చెంచాలు పెద్ద తలనొప్పిగా మారారని ఆయన తన ఏ రచనలో వీరిని గురించి అనేక ఉదాహరణలు ఇచ్చారని కాన్సిరాం పేర్కొన్నారు?
a) అంటరాని తనం
b) రాష్ట్రాలు మైనారిటీలు
c) కాంగ్రెస్ మరియు గాంధీజీ అంటరాని వారికి ఏమి చేశారు
d) రనడె, గాంధీ మరియు జిన్నా

Kansiram mentioned that innocent spoons became a big headache for Dr. BR Ambedkar in which of his works he gave many examples of them?
a) Untouchable Self
b) States are minorities
c) What Congress and Gandhiji did to the untouchables
d) Ranade, Gandhi and Jinnah

61. చెంచా యుగంలో అందరికన్నా ఎక్కువగా నష్టపోయింది ఏ సామాజిక వర్గం వారు అని కాన్షిరాం పేర్కొన్నారు
a) షెడ్యూల్డు కులాలు
b) షెడ్యూల్డు జాతులు
c) వెనుకబడిన తరగతులు
d) మైనారిటీలు
Kanshiram mentions which social class suffered the most during the Chencha era
a) Scheduled Castes
b) Scheduled Species
c) Backward Classes
d) Minorities

62. భారతదేశంలో 85% ఉన్న బహుజనులలో కనీస హక్కులు, గుర్తింపు లేకుండా ఎంత శాతం ప్రజలు ఉన్నారని కాన్షిరాం తన చెంచా యుగం పుస్తకంలో వివరించినారు?
a) 22%
b) 52%
c) 32%
d) 42%
In his book Chencha Yugam, Kanshiram described what percentage of India's 85% majority people are without minimum rights and identity?
a) 22%
b) 52%
c) 32%

d) 42%

63. కుడితిలో కీలు బొమ్మలు(చెంచాలు) గురించి కాన్షీరామ్ గారు వివరిస్తూ భారత రాజకీయ రంగంలో డిమాండ్, సప్లై ఇలాంటి పరిణామం ఏ ప్రాంతంలో ఏర్పడిందని పేర్కొన్నారు.
a) 1956
b) 1966
c) 1976
d)1986
Kanshiram explained about Kuditi's hinged figures (spoons) and mentioned in which area such an evolution of supply and demand in Indian politics took place.
a) 1956
b) 1966
c) 1976
d) 1986

64. పెరియార్ గారు తన ఏ గ్రంథంలో టెస్ట్ ట్యూబ్ బేబీ తో సహా ఎన్నో వైజ్ఞానిక విషయాలను ఊహించి వివరించారు.
a) నవ యుగం
b) రాబోయే ప్రపంచం
c) పగుదరివు
d) మాడ్రన్ రేషనలిస్ట్
Periyar has imagined and explained many scientific matters including test tube baby in his book.
a) New Age
b) World to Come
c) Decomposition
d) Modern rationalist

65. కుల వ్యవస్థను, బ్రాహ్మణత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఏ పండితుడు పట్ల పెరియార్ తన యవ్వనంలో ఆకర్షితుడయ్యాడు
a) పులవార్ వరదయ్య
b) రామానుజం
c) జ్యోతి తసా పండితార్
d)కళ్యాణ సుందర రావు
Periyar in his youth was attracted to which scholar who severely criticized the caste system and Brahminism.
a) Pulawar Varadaiah
b) Ramanujam
c) Jyoti Tasa Pandithar
d) Kalyana Sundara Rao

66. 1930 మే, 10 వ తేదీన దేవదాసి వ్యవస్థ రద్దుకు సంబంధించిన బిల్లును మద్రాస్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మహిళ సంస్కరణ వాది
a) డాక్టర్ ముత్తు లక్ష్మి
b) వై సరస్వతి దేవి
c) డాక్టర్ జ్యోతి మీనన్
d)డాక్టర్ విశాలాక్షి అయ్యర్
On May 10, 1930, a woman reformer introduced a bill to abolish the Devadasi system in the Madras Assembly.
a) Dr. Muthu Lakshmi
b) Y Saraswati Devi
c) Dr. Jyoti Menon

d) Dr. Visalakshi Iyer

67. పెరియార్ ఆందోళనలు గుర్తించిన భారత కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ఆర్టికల్ 15కు 4వ క్లాజును ఏ సంవత్సరంలో చేర్చినది.
a) 1954
b) 1953
c) 1952
d)1951
In which year did the Central Government of India recognizing Periyar's concerns add Clause 4 to Article 15 providing equal opportunities to the backward classes?
a) 1954
b) 1953
c) 1952
d) 1951

68. "నీ కులం చెప్పొద్దు-ఒకరి కులం అడగొద్దు" ఇది ఎవరి వ్యాఖ్య
a)బాల శాస్త్రి జంబేకర్
b) ఇ. వి రామస్వామి నాయకర్
c) అయ్యం కాళీ
d) శ్రీ నారాయణ గురు
"Don't tell your caste-don't ask someone's caste" is someone's comment
a) Bala Shastri Jambekar
b) E. V Ramaswamy Naikkar
c) Ayyam Kali
d) Shri Narayana Guru

69. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించిన కులవృత్తులలో తర్ఫీదు నిచ్చే విధంగా తమిళనాడు ప్రభుత్వం 1952లో ప్రవేశపెట్టిన ఏ పథకానికి పెరియార్ ఆందోళనలు చేశాడు.
a) కులకల్వి తిట్టమే
b) ఫ్లాగ్ షిప్
c) సాంప్రదాయ్
d) సిట్టింగ్ కల్చర్

A scheme introduced in 1952 by the Government of Tamil Nadu to promote students in caste professions related to their parents.
a) Kulakalvi Tittame
b) Flagship
c) Classical
d)Sitting culture

70. మానవుని గొప్పతనానికి నిష్కల్మషతమే నిజమైన కొలమానమని నిష్కపటత్వం, తెలివి తేటలతోపాటు ప్రజహిత ధ్యేయమనేది వున్నవాడే గొప్పవాడని పిలవబడేందుకు అర్హుడవుతాడని, సమాజంలో జరుగుచున్న అన్యాయాన్ని, అక్రమాల్ని అరికట్టేందుకు నిష్కల్మష హృదయంతో యుక్తా యుక్త విచక్షణా జ్ఞానంతో కృషి చేసిన వాడే గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనమని డా " అంబేద్కర్ ఏ సభలో తన సుదీర్ఘపన్యాసంలో సోదాహరణం గా విపులీకరించాడు.
a) మహాదేవ గోవింద రనడే జయంతి సభ
b) అలెగ్జాండర్ జయంతి సభ
c) సీజర్ జయంతి సభ
d) నేపోలియన్ జయంతి సభ

Dr. Ambedkar in his long speech in the assembly said that purity is the true measure of the greatness of a human being, and that the one who has sincerity, intelligence, and public purpose deserves to be called great, and that it is a proof of the great personality who worked with an unblemished heart to prevent the injustice and illegality in the society. made
a) Mahadeva Govinda Ranade Jayanti Sabha
b) Alexander Jayanti Sabha
c) Caesar Jayanthi Sabha
d) Napoleon Jubilee Assembly

71. ఆత్మగౌరవ సిద్ధాంతాన్ని వ్యాప్తి చేయడానికి పెరియార్ తన సంపాదకత్వంలో ఏ వారపత్రికను ప్రచురించసాగాడు
a) కుడి అరసు
b) పగు దారివు (హేతు వాదం)
c) మోడరన్ రేషలిస్ట్
d) విదుతులై

Which weekly journal did Periyar publish under his editorship to spread the theory of self-esteem?
a) Right side
b) Pathway (Rationalism)
c) Modern Racialist
d) Vidutulai

72. ఈ క్రింది వ్యాఖ్యలను పరిశీలింపుము
1. భారతదేశంలోని ఉన్నత సివిల్ సర్వీసులపై ఏర్పాటు చేయబడిన లీ కమీషన్ సిఫారసు అనుసారం 1926లో మొదటి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను భారతదేశంలో నెలకొల్పారు.
2. భారత ప్రభుత్వ చట్టం-1935 సమాఖ్య (కేంద్రం) మరియు ప్రావిన్సుల స్థాయిలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లను ఏర్పాటు చేసింది.

పైన పేర్కొనబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది?
a) 1 మాత్రమే
b) 2 మాత్రమే
c) 1 మరియు 2 కూడా
d) 1 కాదు మరియు 2 కాదు

72. Consider the following comments
1. The first Public Service Commission was set up in India in 1926 on the recommendation of the Lee Commission set up on the Higher Civil Services in India.
2. The Government of India Act-1935 established Public Service Commissions at the Union (Centre) and Provincial levels.

Which of the above statement(s) is/are correct?
a) 1 only
b) 2 only
c) 1 and 2 also
d) Neither 1 nor 2

73. భారత ప్రభుత్వంలో ద్వంద పాలనను ప్రవేశపెట్టిన చట్టం
a) మింటో మార్లే సంస్కరణలు-1909
b) భారత ప్రభుత్వ చట్టం, 1919
c) భారత ప్రభుత్వ చట్టం, 1935
d) భారత కౌన్సిళ్ళ చట్టం, 1861

Act to introduce dual rule in the Government of India
a) Minto Marley Reforms-1909
b) Government of India Act, 1919
c) Government of India Act, 1935
d) Indian Councils Act, 1861

74. ఈ క్రింది వానిలో ఏది భారత రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణం కాదు
a) లిఖిత రాజ్యాంగం
b) అర్ధ సమాఖ్య నిర్మాణం
c) నిబద్ధ న్యాయవ్యవస్థ
d) అధికారాల పంపిణీ
Which of the following is not a salient feature of the Constitution of India?
a) Written Constitution
b) Semi-federal structure
c) Committed Judiciary
d) Distribution of powers.

75. ఈ క్రింది వాటిలో ఏది ప్రవేశికలో లభించిన వరుస క్రమంలో పేర్కొనబడినది
1) అంతస్తు మరియు అవకాశంలలో సమానత్వం
2) ఆలోచన, భావ ప్రకటన, నమ్మకము, విశ్వాసము మరియు ఆరాధనలో స్వేచ్ఛ
3) సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయము
4)వ్యక్తి గౌరవమునకు భరోసా కల్పించే సౌభ్రాతృత్వం
5) జాతీయ సమైక్యత మరియు సమగ్రత

a) 5,1,2,4,3
b) 3,2,1,4,5
c) 3,1,2,5,4
d) 1,2,4,3,5

Which of the following is mentioned in the order in which it is found in the introduction?
1) Equality of floor and opportunity
2) Freedom of thought, expression, belief, faith and worship
3) Social, economic and political justice
4) Brotherhood which ensures dignity of the individual
5) National integration and integrity

a) 5, 1, 2, 4, 3
b) 3, 2, 1 ,4, 5
c) 3, 1, 2, 5, 4
d) 1, 2, 4, 3, 5

76. భారత రాజ్యాంగం యొక్క ప్రవేశిక లోని ఆర్థిక న్యాయము అను పదం దీని కొరకు ఒక తీర్మానము
a) సంపద సమాన పంపిణీ
b) న్యాయ పాలనలో ఆర్థిక అంశము
c) సామాజిక-ఆర్థిక విప్లవము
d) పేదలకు చవకగా న్యాయము
The word economic justice in the Preamble of the Constitution of India is a resolution for this.

a) Equal distribution of wealth
b) Financial aspect of rule of law
c) Socio-economic revolution
d) Affordable justice for the poor

77. ఈ క్రింది వాటిలో దేనికి భారతదేశ పౌరసత్వ హక్కును నియంత్రించే అధికారం కలదు
a) కేంద్ర క్యాబినెట్
b) పార్లమెంటు
c) సుప్రీంకోర్టు
d) న్యాయ కమిషన్
Which of the following has the power to regulate the right to citizenship of India?
a) Central Cabinet
b) Parliament
c) Supreme Court
d) Judicial Commission

78. భారతదేశంలోని ఒక రాష్ట్ర సరిహద్దును మార్చే విధానము దీనిలో పొందుపరచబడినది
a) ప్రకరణ 368
b) ప్రకరణ 130
c) ప్రకరణ 70
d) ప్రకరణ 3
It contains the procedure for changing the boundary of a State in India
a) Article 368
b) Article 130
c) Article 70
d) Passage 3

79. భార్య భర్తలు ఇద్దరూ సమానం అనే భావన రాజ్యాంగంలోని ఏ ప్రకరణలో ఇమిడి ఉన్నది
a) ప్రకరణ 14
b) ప్రకరణ 15
c) ప్రకరణ 16
d) ప్రకరణ 19
In which Article of the Constitution the concept of equality of husband and wife is contained
a) Paragraph 14
b) Paragraph 15
c) Paragraph 16
d) Paragraph 19

80. కుటుంబంలోని ఆడ, మగ పిల్లలు మధ్య తల్లిదండ్రులు లింగ వివక్షత చూడకూడదు అనే భావన రాజ్యాంగంలోని ఏ ప్రకరణలో ఇమిడి ఉంటుంది
a) ప్రకరణ 13
b) ప్రకరణ 14
c) ప్రకరణ 15
d) ప్రకరణ 12
Which Article of the Constitution contains the notion that parents should not discriminate between male and female children in the family?

a) Paragraph 13
b) Paragraph 14
c) Paragraph 15
d) Paragraph 12

81. రాజ్యాంగంలోని 17 ప్రకరణను అనుసరించి అస్పృశ్యత అనే సాంఘిక దురాచారమును నిషేధించినప్పటికీ2022 జులై నెలలో 9 సంవత్సరముల బాలుడు కుండలో మంచినీళ్లు తాగినందుకు ఉపాధ్యాయుడు కొట్టటం వలన బాలుడు మరణించిన సంఘటన ఏ  రాష్ట్రంలో జరిగినది?
a) మధ్యప్రదేశ్
b) రాజస్థాన్
c) ఉత్తర ప్రదేశ్
d)మహారాష్ట్ర

Although the social evil of untouchability is prohibited under Article 17 of the Constitution, in July 2022, a 9-year-old boy died due to being beaten by a teacher for drinking fresh water from a pot, in which state?
a) Madhya Pradesh
b) Rajasthan
c) Uttar Pradesh
d) Maharashtra

82. శాస్త్ర విజ్ఞానము, మానవత్వము, శాస్త్రీయ పరిశోధన సంస్కరణలను పెంపొందింప చేయడం రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది ?
a) 50A
b) 52A
c) 53A
d)51A
Which article of the constitution mentions the promotion of scientific, humanitarian and scientific research reforms?
a) 50A
b) 52A
c) 53A
d) 51A

83. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 72 సంవత్సరాలు పూర్తి అయినది. నిర్దేశిక నియమాల అమలకు ప్రభుత్వాలు అనేక చట్టాలు, పథకాలు రూపొందించాయి. ఈ క్రింది వానిలో సరికాని దానిని గుర్తించుము.
a) సహకార సంఘాల రాజ్యాంగ ప్రతిపత్తి-2013
b) ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు-2020
c) వెట్టి చాకిరి నిషేధ చట్టం-1976
